
ఒంగోలు నగరపాలక సంస్థలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కమిషనర్, పక్కన ఒంగోలు ఎంపీ, మేయర్


ఒంగోలు జీజీహెచ్‌లో జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్


ఒంగోలులోని డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ కళ్యాణి


ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ లక్ష్మీప్రసన్న


సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆదిలక్ష్మి


పడమటినాయుడుపాలెం సచివాలయంలో వేడుకల్లో పాల్గొన్న సచివాలయాల సిబ్బంది


ఆంధ్రకేసరి యూనివర్శిటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు


కొత్తపట్నం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మధుసూదన్‌రావు

వెల్లివిరిసిన దేశభక్తి

- అంబరాన్నంటిన గణతంత్ర దిన సంబరాలు
- కార్యాలయాలు, విద్యాసంస్థల్లో రెపరెపలాడిన జాతీయ జెండాలు
- రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదామని వక్తల పిలుపు

ఒంగోలు సిటీ: దేశభక్తి భావం వెల్లివిరిసింది. వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఆదివారం 76వ గణతంత్ర దిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని కార్యాలయాలు, విద్యాసంస్థలు, తదితర ప్రాంతాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని జాతీయ జెండాలు ఎగరేసి వందనం చేశారు. రాజ్యాంగం గొప్పతనాన్ని గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదామంటూ వక్తలు పిలుపునిచ్చారు.

జిల్లా జైలు, జెడ్పీ కార్యాలయంలో...

ఒంగోలులోని జిల్లా జైలులో పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి, జైలు అధికారులు, సిబ్బంది ఖైదీలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఖైదీలకు మన దేశ రాజ్యాంగ గొప్పతనం, పరిపాలనా విధానం, చట్టాలు, తదితర అంశాల గురించి వివరించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సబ్ జైళ్ల అధికారి మోహమ్మద్ ఇర్ఫాన్, జైలు వైద్యాధికారి కె.ఎస్.వి.ఎస్.బ్రహ్మతేజ, జైలర్ శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్ కేవీ వసంతరావు, సిబ్బంది పాల్గొన్నారు. జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. జెడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్ కాలేజీ, ఆంధ్రకేసరి యూనివర్శిటీలో...

ఒంగోలులోని డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టరు డి.కళ్యాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. దేశభక్తి గీతాలాపన, నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆంధ్రకేసరి యూనివర్శిటీలో వైస్ చాన్సిలర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు.

ఒంగోలు జీజీహెచ్, గ్రంథాలయంలో...

ఒంగోలులోని జీజీహెచ్‌లో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టరు ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టరు బాలాజీ నాయక్, సీఎస్‌ఆర్ ఎంఓ డాక్టరు మాధవీలత, నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన కె.శ్రీధర్‌రెడ్డి, జూనియర్ సహాయకులు శాంసన్‌లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగమన్నారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డైరెక్టరు భాస్కరరావు, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో...

ఒంగోలు అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.లక్ష్మీప్రసన్న జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రకారం కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యాలయ డీఏఓ కృష్ణారావు, తహసీల్దారు ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, డీటీ సాయిపవన్, అలేఖ్య, సీనియర్ అసిస్టెంట్ రాము, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో...

ఒంగోలు సబర్బన్: స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. ఒంగోలు నగరానికి చెందిన త్రివిధ దళాలలో పనిచేసిన వారిని, నగర పాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో జాతీయ జెండా ఎగురవేసిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ...


చీమకుర్తిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి/చీమకుర్తి రూరల్:

స్థానిక బీవీఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులతో పాటు స్వీట్లు పంచిపెట్టారు. చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణయ్య జెండాలు ఎగురవేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలు, టీచర్లు మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ కార్యాలయాల మీదుగా నిర్వహించిన ర్యాలీ ఆకర్షించింది. పాఠశాల ఆవరణలో టీచర్లు ప్రదర్శించిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. క్రీడా పోటీల్లో విజేతలకు, ఎక్కువ హాజరు శాతం ఉన్న వారికి బహుమతులు అందించారు. చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రాఘవేంద్ర జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, పరిపాలన అధికారి వి.శ్రీనివాసరావు, అజిత, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులకు మిఠాయిలు పంచారు. చీమకుర్తి మండలంలోని పడమటినాయుడుపాలెం సచివాలయంలో సర్పంచ్ బొంతా కరుణప్రియ సంతోష్ జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.మధుసూదన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో సుధాకర్ బాబు, మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.సుబ్బారావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా గణతంత్ర దిన వేడుకలు నిర్వహించారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, 15 పంచాయతీల కార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో...

సంతనూతలపాడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఎంపీడీవో సురేష్‌బాబు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అజయ్ బాబు జెండా ఆవిష్కరించారు. ఏఎస్సై, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సంతనూతలపాడు హైస్కూల్లో ఆదివారం ఇన్‌చార్జి హెచ్‌ఎం నల్లూరి ఉమామహేశ్వరి జాతీయ జెండా ఎగురవేశారు. ఎంఈఓ డి.వెంకారెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తస్నీరు రాగమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ ఆళ్లచెరువు నాగధనలక్ష్మి, పీడీలు శ్రీనివాసరెడ్డి, మల్లికారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయులు పంపిణీ చేశారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో జూనియర్ ఇంజినీర్ కృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. సంతనూతలపాడు బస్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద వాసవీక్లబ్, మహిళాక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు నివాళులర్పించారు. ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికై ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడంతో పలువురు అభినందించారు. సంతనూతలపాడులోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో డైరెక్టర్ భాస్కర్ పటేల్ జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంతనూతలపాడు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ముందుగా మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివరామయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్ కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ ఆనంద్ మోహన్ జాతీయ పతాకాలు ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వి.జ్యోతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రతి నాయకునికి ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ముందుగా చిన్నారులు దేశభక్తి గేయాలు ఆలపించి ఉత్సాహాన్ని నింపారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, మండవ బాలచంద్రమౌళి, రజని, ఎంపీటీసీలు దేవదాసు, పైనం ప్రభాకర్, సర్పంచ్ రామాంజనేయులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొని గణతంత్ర దిన వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. బీ నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పులిచర్ల పరంధామిరెడ్డి, మారెడ్డి ప్రతాప్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రవి, ఏపీవో రవి, సిబ్బంది పాల్గొన్నారు.


సంతనూతలపాడు ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సురేష్‌బాబు


మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీడీవో జ్యోతి, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, తదితరులు


నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ


ఒంగోలులో నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు


ఒంగోలులోని జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఈఓ చిరంజీవి


ఒంగోలులోని జిల్లా జైలులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి


జిల్లా గ్రంథాలయంలో జెండా వందనం చేస్తున్న కార్యదర్శి ఆదిలక్ష్మి


చీమకుర్తి జెడ్పీ బాలికల హైస్కూల్లో ముగ్గులను పర్యవేక్షిస్తున్న టీచర్లు


చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డుపై హర్షం


సమావేశంలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

చీమకుర్తి: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందంటూ ఎంఆర్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం చీమకుర్తి క్రిస్టియన్‌పాలెంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కృష్ణమాదిగ పోరాట పటిమను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్‌ఎఫ్ సంఘాల నాయకులు తొరటి ఆనంద్, జడ విజయకుమార్, బుట్టి సాల్మన్, పాలెపోగు బాబూరావు, పాటిబండ్ల భిక్షాలు, జడ సుగుణరావు, కర్నా ప్రసాద్, బిరుదుల లింగయ్య, పాటిబండ్ల జక్రయ్య, స్థానికులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో...

సంతనూతలపాడు: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడాన్ని హర్షిస్తూ సంతనూతలపాడు క్రిస్టియన్ పాలెంలో ఆదివారం సాయంత్రం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ పాల్గొని కేక్ కట్ చేశారు. ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకుడు అట్లూరి అశోక్‌కుమార్ మాదిగ, సంతనూతలపాడు మండల అధ్యక్షుడు పాలపర్తి రవికుమార్, నాయకులు పాలపర్తి శ్రీనివాసరావు మాదిగ, అట్లూరి భిక్షాలు మాదిగ, వంకాయలపాటి కోటేశ్వరరావు మాదిగ, బుడంగుంట నాగేశ్వరరావు మాదిగ, స్థానిక వార్డు మెంబర్ నెహేమియా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కలెక్టర్ ఎట్ హోం కార్యక్రమం

ఒంగోలు అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఎట్ హోం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించి తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరీలు ఆకట్టుకున్నాయి. విధుల్లో నిత్యం బిజీగా గడిపే అధికారులు, ప్రజాప్రతినిధులు ఎట్ హోం కార్యక్రమంలో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, జిల్లా జడ్జి ఏ భారతి, ఎస్పీ దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మార్క్‌ఫెడ్ ఎండీ మునజీర్ జిలానీసామూన్, సాంస్కృతిక కమిషన్ చైర్మన్ తేజస్విని, రైతు మిషన్ చైర్మన్ శ్రీనివాస్, మేయర్ సుజాత, డీఆర్‌ఓ ఓబులేసు, మార్కాపురం సబ్‌కలెక్టర్ త్రివినాగ్, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్ బాబు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ఎట్ హోంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, తదితరులు

డీఈఓకు ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ అందజేత

ఒంగోలు సిటీ: ఏపీటీఎఫ్ 2025 డైరీ, జీఓ బుక్, వాల్ టేబుల్ క్యాలెండర్లను డీఈఓ అత్తోట కిరణ్‌కుమార్, ఒంగోలు ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వరరావు, పరీక్షల విభాగం ఏసీ శివకుమార్, విద్యాశాఖ ఏడీ, సూపరింటెండెంట్‌లకు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్ ఆదివారం అందజేశారు. ఐఫియా కౌన్సిలర్ పి.వి.సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి కేవీజీ కీర్తి, జిల్లా అధ్యక్షుడు బి.వెంకటరావు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను డీఈఓ కిరణ్‌కుమార్‌కు అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

వైభవంగా గంధ మహోత్సవం


పెద్దకొత్తపల్లి దర్గాలో పూజలు చేస్తున్న భక్తులు

మద్దిపాడు: మండలంలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సయ్యద్ కరీముల్లాషా ఖాదిరి 41వ గంధ మహోత్సవాన్ని ఆదివారం సాయంత్రం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి భక్తులు దర్గాను దర్శించుకుని పూజలు చేశారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. గంధం ఊరేగింపును అర్ధరాత్రి ఒంటిగంట నుంచి ప్రారంభించారు. సోమవారం ఉదయం దర్గాను దర్శించిన భక్తులకు గంధం పంచనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

రెండు పొగాకు బ్యారన్లు దగ్ధం

మద్దిపాడు: మండలంలోని నరసాయపాలెం గ్రామంలో రెండు పొగాకు బ్యారన్లు దగ్ధమయ్యాయి. నల్లూరి బక్కయ్య, నల్లూరి కన్యాకుమారి అనే రైతులకు చెందిన పొగాకు బ్యారన్లు శనివారం అర్ధరాత్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైరింజిన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. ఒక్కో బ్యారన్‌కు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతులు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహాలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

బాలానందన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

కొత్తపట్నం: బాలానందన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని అందరూ మెలగాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. నాయకత్వ స్థాయి క్లాసుల్లో భాగంగా రెండో రోజు ఆదివారం బాలానందన్‌కు శత జయంతి సభ జరిగింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముందుగా ఉమామహేశ్వరరావు, పలువురు సీఐటీయూ నాయకులు కలిసి బాలానందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ పి.కల్పన, టి.మహేష్, పి.ఆంజనేయులు, టి.రంగారావు, డీకేఎం రఫీ, ఈదర అన్నపూర్ణ, కొర్నెపాటి శ్రీనివాసరావు, కొత్తపట్నం మండల సీఐటీయూ కార్యదర్శి స్వామిరెడ్డి, శ్రీనివాసరావు, అన్వర్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసపత్రాలు


ప్రశంసపత్రం అందుకుంటున్న ప్రొఫెసర్ ఎం.హర్షప్రీతం దేవ్‌కుమార్

ఒంగోలు సిటీ: స్థానిక ఆంధ్రకేసరి యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సోషల్ వర్క్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న డాక్టరు ఎం.హర్షప్రీతం దేవ్‌కుమార్‌కు ఉత్తమ సేవలకుగానూ ఆదివారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతులమీదుగా ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.


ఉత్తమ ఏపీఎం అవార్డు అందుకుంటున్న సుబ్బారావు

సుబ్బారావుకు ఉత్తమ ఏపీఎం అవార్డు...

మద్దిపాడు: ఒంగోలులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ ఏపీఎంగా మద్దిపాడు ఏపీఎం కాకమాను సుబ్బారావు అవార్డు అందుకోవడంతో పలువురు అభినందించారు. మద్దిపాడు మండలంలో మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడం, రికవరీ చేయడంలో జిల్లాలోనే అన్ని మండలాల కంటే ముందుండి ఉత్తమ ఏపీఎంగా ఎంపికవడం అభినందనీయమని పలువురు అన్నారు.

సుబ్బులమ్మకు చుండూరి రవిబాబు నివాళులు

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కల్లగుంట బ్రహ్మయ్య అమ్మమ్మ కొల్లిపర సుబ్బులమ్మకు పార్టీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కర్త చుండూరి రవిబాబు, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకర్, తదితర నాయకులు ఆదివారం నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నిమిషం పాటు మౌనం పాటించారు. వారి బంధువులతో కొద్దిసేపు మాట్లాడి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ స్వర్ణ సుబ్బారావు, నాయకులు కల్లగుంట బ్రహ్మయ్య, కొల్లపర హరిబాబు, ఆర్.శ్రీను, కోవూరి రవి, చెన్నుపల్లి పాండురంగారావు, కొల్లిపర రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.


సుబ్బులమ్మకు నివాళులర్పిస్తున్న చుండూరి రవిబాబు